



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
జనవరి 3, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు

## చెక్ పెట్టేందుకు కేంద్రం ముందడుగు

**13 మందితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**కృష్ణా-గోదావరి సమస్యలపై సమగ్ర అధ్యయనం**

**మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు**

**ఇరు రాష్ట్రాల నుంచి నలుగురు చొప్పున సభ్యులు**

**కేంద్ర జలసంఘం చైర్మన్ సారథ్యం**

న్యూఢిల్లీ, హైదరాబాద్, జనవరి 2: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న జల వివాదాలకు పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదీజలాలను న్యాయంగా, సమర్థవంతంగా పంచుకునే దిశగా ఆచరణాత్మక మార్గాలను సూచించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ కమిటీ ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, నిర్వహణలో తలెత్తుతున్న సమస్యలను సాంకేతిక కోణంలో సమగ్రంగా పరిశీలించనుంది. రాష్ట్ర విభజన తర్వాత పెండింగ్‌లో ఉన్న వివాదాలు, ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగంపై వస్తున్న అభ్యంతరాలను అధ్యయనం చేసి కేంద్రానికి సూచనలు చేయనుంది. గతేడాది జూలై 16న

(మిగతా 2వ పేజీలో)

# మూసీపై విషప్రచారం

**ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబాటు**

**అసత్య ఆరోపణలపై సీఎం ఘాటు స్పందన**

**అవినీతి ఆరోపణలను కొట్టిపారేసిన రేవంత్‌రెడ్డి**

**పేదల పునరావాసమే ప్రధాన లక్ష్యం**

**మూసీ పునరుజ్జీవంపై సభలో తీవ్ర వాగ్వాదం**

**మూసీ నది ప్రక్షాళన అంశంపై శాసనసభలో తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. ప్రక్షాళన పేరుతో అవినీతి ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. అసత్య ప్రచారంతో ప్రజల్లో భయాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీ కాలుష్యాన్ని మించిన విషం విపక్ష నేతల మాటల్లో ఉందని వ్యాఖ్యానించారు. ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.**



హైదరాబాద్, జనవరి 3: మూసీ నది ప్రక్షాళనను శాశ్వతంగా చేపట్టాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుంటే, విపక్ష బీఆర్ఎస్ అసత్య ఆరోపణలతో ప్రజల్లో అపోహలు కలిగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శాసనసభలో మూసీ పునరుజ్జీవంపై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ, లక్షల కోట్ల కాంట్రాక్టులు, కోట్ల రూపాయల కమీషన్లంటూ ప్రచారం చేయడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. ఇలాంటి మాటల్లోని విషం మూసీ కాలుష్యాన్ని మించిన ప్రమాదకరమని అన్నారు. మూసీ ప్రక్షాళన కావాలా లేదా అన్నది విపక్షం స్పష్టంగా చెప్పాలని సీఎం ప్రశ్నించారు. ప్రక్షాళనకు సహకరించాలంటే సూచనలు ఇవ్వాలని, వ్యతిరేకంగా ఉంటే కారణాలు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మూసీ కోసం ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. అప్పట్లో కాంట్రాక్టులు, కమీషన్లు, పంపులు, లిఫ్టులు, ఫామ్‌హౌస్‌లకే పరిమితమయ్యారని విమర్శించారు. తమను కూడా అదే దృష్టితో చూసి ఆరోపణలు చేయడం తగదన్నారు. మూసీ ప్రక్షాళనకు అంతర్జాతీయ స్థాయి నిపుణుల సహకారం తీసుకుంటున్నామని, సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధమైన తర్వాతే ఖర్చుల అంచనాలు వెల్లడిస్తామని సీఎం స్పష్టం చేశారు. ముందే అంచనాలు చెప్పే అలవాటు తమకు లేదని అన్నారు. దుర్వాసనతో నిండిన మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించాలనుకునే వారు ఎవరూ ఉండరని, అక్కడ ఎక్కువగా నిరుపేద కుటుంబాలే ఉంటున్నారని పేర్కొన్నారు. అలాంటి కుటుంబాలకు మెరుగైన నివాసాలు, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మూసీ కాలుష్యం కారణంగా నల్లగొండ జిల్లా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని సీఎం గుర్తు చేశారు. పరిశ్రమల వ్యర్థాలు, ఇతర మలినాలు నదిలో కలుస్తుండటమే సమస్యకు కారణమని వివరించారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గోదావరి నుంచి ఇరవై టీఎంసీల నీటిని తరలించి, అందులో పదిహేను టీఎంసీలను తాగునీటి అవసరాలకు, ఐదు టీఎంసీలను మూసీలో నిరంతరం స్వచ్ఛమైన నీరు ప్రవహించేందుకు వినియోగిస్తామని తెలిపారు. మార్చి చివరి నాటికి అంచనాలు సిద్ధం చేసి పనులకు శ్రీకారం చుడతామని చెప్పారు. చర్చలో పాల్గొన్న

(మిగతా 2వ పేజీలో)




## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

సంక్రాంతి లోపే లేదా
వెంటనే షెడ్యూల్ ప్రకటనకు కసరత్తు

రాష్ట్ర ఎన్నికల సంఘానికి
గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం

డావోస్, అమెరికా పర్యటనల
అనంతరం జిల్లాల పర్యటనకు సీఎం

స్థానిక ఎన్నికలతోనే
కేంద్ర నిధుల విడుదలకు మార్గం

హైదరాబాద్: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ దిశగా ప్రభుత్వం వేగం పెంచింది. ఈ నెలలోనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఫిబ్రవరిలో పోలింగ్ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సంక్రాంతికి ముందు లేదా అనంతరం తప్పనిసరిగా షెడ్యూల్ విడుదల చేసి, వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ నెల 11 లేదా 20వ తేదీల్లో షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫిబ్రవరి రెండో లేదా మూడో వారంలోగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెలలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. స్విట్జర్లాండ్‌లోని

(మిగతా 2వ పేజీలో)

# సభకు దూరంగా బీఆర్ఎస్

స్పీకర్ వైఖరి, సీఎం వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం

శీతాకాల సమావేశాల మొత్తం బహిష్కరణకు నిర్ణయం

గన్‌పార్క్‌లో నిరసన.. నేటి కార్యాచరణపై ఉత్కంఠ



హైదరాబాద్, జనవరి 3: శాసనసభ స్పీకర్ ఏకపక్ష వైఖరి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్రజాస్వామిక ప్రవర్తనకు నిరసనగా శీతాకాల శాసనసభ సమావేశాలను పూర్తిగా బహిష్కరిస్తున్నట్టు బీఆర్ఎస్ ప్రకటించింది. శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో మూసీ నది పునరుజ్జీవంపై జరిగిన చర్చలో చోటు చేసుకున్న పరిణామాలు ఈ నిర?యానికి దారితీశాయి. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు వివరణ కోరే అవకాశం ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వాకౌట్ అనంతరం శాసనసభ లాబీలోని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ చాంబర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు

(మిగతా 2వ పేజీలో)



సభలో ప్రధానిపై వ్యాఖ్యలు..

## స్పీకర్ వైఖరి అభ్యంతరం

ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బండి సంజయ్

ఆ మాటలకు స్పీకర్ నవ్వడం మరింత బాధాకరం

ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్



## క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్

భవనాల బీఆర్ఎస్‌కు ప్రభుత్వం సిద్ధం

న్యాయ అడ్డంకులు
తొలగించాక ప్రకటన: మంత్రి శ్రీధర్‌బాబు

మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ...

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన బర్సే దేవా



హైదరాబాద్: ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొంటున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న సమస్యలు, ఎన్‌కౌంటర్లు, నేతల ఆరోగ్య సమస్యలు, అంతర్గత గ్రూపు సమస్యలు ఇప్పటికే పార్టీని బలహీనపరిచాయి. ఈ సంక్షోభంలో మరో కీలక మావోయిస్టు నేత బర్సే దేవా ఈ రోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. బర్సే దేవా మావోయిస్టు గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తూ, పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న నేత. ముఖ్యంగా ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేత హిడ్మా మరణించిన తర్వాత, పార్టీకి అవసరమైన ఆయుధాలు, వ్యూహాలు, రక్షణ కార్యకలాపాలన్నింటిని బర్సే దేవా చూసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. బర్సే దేవా, హిడ్మా

(మిగతా 2వ పేజీలో)

# పల్లె రుణం తీర్చుకునే తరుణం.. పల్లె తల్లికి ఇచ్చిన మాటపై నిలబడ్డ గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

**కోతుల నివారణకు బోన్ల ఏర్పాటు చేసే**

**అటవీ ప్రాంతానికి వానరుల తరలింపుకు కృషి !**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో కోతుల బెడదతో వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గ్రామంలోని కోతుల, కుక్కల బెడదను నివారణ చర్యలు చేపడతామని ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి –లింగస్వామి ఎన్నికల హామీలో భాగంగా గ్రామంలోని కోతుల నివారణకు చర్యలు చేపట్టడం జరిగింది, బోన్లు ఏర్పాటు చేసి అటవీ ప్రాంతానికి ఓనర్ల తరలింపు కోతుల నివారణ కార్యక్రమం తో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి– లింగస్వామిని అభినందిస్తున్నారు

# క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్

**భవనాల బీఆర్ఎస్‌కు ప్రభుత్వం సిద్ధం**

**న్యాయ అడ్డంకులు తొలగించాక ప్రకటన: మంత్రి శ్రీధర్‌బాబు**

**రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి**



హైదరాబాద్, జనవరి 2: నగరంలో అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాల సమస్యకు పరిష్కారంగా భవన క్రమబద్ధీకరణ పథకం (బీఆర్ఎస్)ను ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. జీహెచ్ఎంసీ చట్ట సవరణలపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. నగరంలో వేలాది కుటుంబాలు భవన క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నాయని ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, విద్యుత్తు, తాగునీటి సదుపాయాలు పొందుతూ నిర్మాణ అనుమతులు తీసుకోని భవనాలు హైదరాబాద్‌లో పెద్ద సంఖ్యలో ఉన్నాయని చెప్పారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రకటించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. అయితే ఈ పథకానికి సంబంధించి కొన్ని న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని, వాటిని తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి వివరించారు. చట్టపరమైన అడ్డంకులు పూర్తిగా తొలగిన వెంటనే భవన క్రమబద్ధీకరణ పథకాన్ని అధికారికంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ విభజన అంశం కూడా సభలో చర్చకు వచ్చింది. కొత్తగా ఏర్పాటు చేయనున్న 300 వార్డులకు తగినంత సిబ్బందిని నియమించాలని అక్బరుద్దీన్ ఒవైసీ, బీజేపీ సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిబ్బంది నియామకం పూర్తయ్యాకే జీహెచ్ఎంసీ విభజనపై ముందుకు వెళ్తామని మంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మామిడిపల్లిలో అమిటీ విశ్వవిద్యాలయం, భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖీ గ్రామంలో సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య రంగానికి అనుబంధంగా రిహాబిలిటేషన్ విభాగంలో యూజీ, పీజీ, డాక్టరేట్ కోర్సులు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ విశ్వవిద్యాలయాల్లో 25 శాతం సీట్లను ప్రభుత్వం భర్తీ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని పలువురు సభ్యులు సభలో కోరారు. ఇదిలా ఉండగా, సభలో మాట్లాడేందుకు సమయం ఇవ్వడం లేదని బీజేపీ సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరికి ఎక్కువ సమయం ఇస్తూ, మిగతావారిని పక్కన పెడుతున్నారని వ్యాఖ్యానించారు. షేర్వాణీలు ధరించిన వారికి ప్రాధాన్యం ఇస్తే తాము కూడా షేర్వాణీలు వేసుకుని వస్తామని ఎద్దేవా చేశారు.


# శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

**శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం**

**ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా,**

**కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి విమానాలు రద్దు**

**జాతీయ రహదారులపై దట్టమైన పొగ అలుముకోవడంతో ఢీకొన్న వాహనాలు**



తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా పొగమంచు కమ్ముకుంటోంది. ఈరోజు హైదరాబాద్–విజయవాడ, హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారులపై కూడా దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై పలు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. శంషాబాద్ నుంచి సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది.

# గండిగూడలో రూ.1200 కోట్ల భూమికి కంచె.. కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం



హైదరాబాద్ : హైదరాబాద్ శివార్లలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడేందుకు అధికారులు రంగంలోకి దిగారు. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, గండిగూడ గ్రామంలోని 12.17 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) తన అధీనంలోకి తీసుకుంది. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి ధర సుమారు రూ.1200 కోట్లు ఉంటుందని అంచనా. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. అక్రమ కబ్జాలు జరుగుతున్నట్లు నిర్ధారించుకున్న తర్వాత, వెంటనే ఆ భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని, హైడ్రా పరిరక్షణలో ఉందని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులను కూడా అక్కడ ఏర్పాటు చేశారు. మిగిలిన ఖాళీ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం కాపాడటమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. గండిగూడలోని సర్వే నంబర్ 43లో మొత్తం 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఒక ఎకరాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, మరో తొమ్మిది ఎకరాలను చెత్త నిర్వహణ, ప్రాసెసింగ్ కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి గతంలో కేటాయించారు. మిగిలిన 12 ఎకరాలకు పైగా భూమి క్రమంగా కబ్జాకు గురవుతుండటంతో స్థానికులు హైడ్రా పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. భూమి ప్రభుత్వానిదేనని ధ్రువీకరించుకున్న తర్వాత హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ ఆదేశాలతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. భూమిని స్వాధీనం చేసుకునే సమయంలో, ఆ స్థలంలో అప్పటికే ఒక ఆలయం, ఒక మసీదు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ నిర్మాణాలను ఏమాత్రం తాకబోమని, వాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి మిగతా ఖాళీ స్థలాన్ని మాత్రమే పరిరక్షిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. హైదరాబాద్ రీజియన్‌లోని ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు హైడ్రా వర్గాలు తెలిపాయి.

# మూసీపై విషప్రచారం

బీఆర్ఎస్ ఉపనేత హరీశ్‌రావు, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చితే సహించబోమని హెచ్చరించారు. ఇప్పటివరకు ఎంతమంది నిర్వాసితులయ్యారో, వారికి ఇచ్చిన పరిహారం ఏమిటో వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కూడా మూసీ నది ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా ప్రక్షాళన జరగాలని సూచించారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక విలువలు కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. మాట్లాడే అవకాశంపై వివాదం తలెత్తడంతో సభలో ఉద్రిక్తత నెలకొంది. హరీశ్‌రావు వ్యాఖ్యల సమయంలో మైక్‌ను నిలిపివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా కొన్ని వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించినట్టు స్పీకర్ ప్రకటించారు.

# తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం ముందడుగు

కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షతన జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తీసుకున్న నిర?యానికి అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. కేంద్ర జలసంఘం చైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. కృష్ణా, గోదావరి నదుల యాజమాన్య బోర్డుల చైర్మన్లు సభ్యులుగా ఉంటారు. జాతీయ నీటి అభివృద్ధి సంస్థ చీఫ్ ఇంజనీర్‌కూ కమిటీలో స్థానం కల్పించారు. కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్ మెంబర్–సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ నుంచి జలవనరుల శాఖకు చెందిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సలహాదారు, ఇంజనీర్–ఇన్–చీఫ్, చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉంటారు. తెలంగాణ నుంచి నీటిపారుదల, జలవనరుల శాఖల సలహాదారు, ప్రిన్సిపల్ సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీ, ఇంజనీర్–ఇన్–చీఫ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కమిటీ ఏర్పాటైన తేదీ నుంచి మూడు నెలల్లోగా తన నివేదికను కేంద్రానికి సమర్పించాలని జలశక్తి శాఖ ఆదేశించింది. అవసరమైతే ఇతర సాంకేతిక నిపుణులను, సంస్థలను చర్చలకు ఆహ్వానించే అధికారం కూడా కమిటీకి ఇచ్చారు. సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలకు అయ్యే ఖర్చులను సంబంధిత శాఖలే భరించాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన చట్టం, బచావత్ ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం నీటి పంపకాలు జరగాలని తెలంగాణ కోరుతుండగా, కొన్ని ప్రాజెక్టులపై ఏపీ ప్రతిపాదనలకు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న విభేదాలకు సమగ్ర పరిష్కారం చూపే దిశగా ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## సభలో ప్రధానిపై వ్యాఖ్యలు.. స్పీకర్ వైఖరి అభ్యంతరం

**ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బండి సంజయ్**

**ఆ మాటలకు స్పీకర్ నవ్వడం మరింత బాధాకరం**

**ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్**

హైదరాబాద్, జనవరి 2: ప్రధాని నరేంద్ర మోదీపై శాసనసభలో చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా అభ్యంతరకరమని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, వాటిని సభలో అనుమతించడం, ఆ మాటలకు స్పీకర్ స్పందించిన తీరు మరింత బాధాకరమని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన స్పీకర్ నుంచి ఇలాంటి ప్రవర్తన రావడం దురదృష్టకరమని అన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం ప్రజల మద్దతును కోల్పోయిందని, ఇందుకు బాధ్యతలేని వ్యాఖ్యలే ప్రధాన కారణమని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన సభను వ్యక్తిగత దూషణలకు వేదికగా మార్చడం సరికాదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందడుగు వేసిందని, అభివృద్ధి, భద్రత, అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష‘ పెరిగిందని తెలిపారు. దీనిని తట్టుకోలేకే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు రాజకీయ విమర్శలకు, వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాయని విమర్శించారు. ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, దేశ ప్రజలకు, గౌరవ ప్రధానికీ స్పష్టమైన క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలు, సభా సంప్రదాయాలు కాపాడే బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోలేదని స్పష్టం చేశారు.

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ... తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన బర్సే దేవా

ఒకే గ్రామానికి చెందినవారని, దీంతో మావోయిస్టు పార్టీలో ఆయన పాత్ర మరింత కీలకమని విశ్లేషకులు చెబుతున్నారు. పోలీసులకి లొంగిన తర్వాత, బర్సే దేవా దగ్గర మౌంటెన్ ఎల్ఎంజీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆయన పర్యవేక్షించిన మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యులు కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ పరిణామంతో, మావోయిస్టు పార్టీకి కీలకంగా నిలిచిన నాయకత్వ వ్యవస్థలో పెద్ద గ్యాప్ ఏర్పడింది. రేపు బర్సే దేవాను మీడియా ముందు ఉంచి, ఆయన లొంగిపోవడంలో వచ్చే ప్రాముఖ్యత, స్వాధీనం చేసిన ఆయుధాల వివరాలు, మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యుల గురించి డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా వివరించనున్నారు. ఈ సంఘటన తెలంగాణలోని మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. గతంలో, అనేక మంది కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, ఆరోగ్య సమస్యలు, పార్టీ అంతర్గత విభజనలు వంటి కారణాలతో ఇప్పటికే ఎంతోమంది సరెండర్ అయ్యారు. తాజాగా బర్సే దేవా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయిన తరువాత, పార్టీ వ్యూహాలపై తీవ్ర ప్రభావం పడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. మావోయిస్టు ఉద్యమం ఇప్పటి వరకు చూసుకున్న వ్యూహాలను సరిచూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది.

# సభకు దూరంగా బీఆర్ఎస్

హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి సహా ఇతర సభ్యులు ప్రభుత్వ తీరుపై చర్చించి, ప్రస్తుత సమావేశాలు ముగిసే వరకు అసెంబ్లీకి దూరంగా ఉండటమే సరైనదన్న అభిప్రాయానికి వచ్చారు. ఈ పరిణామాలను పార్టీ అధినేత కేసీఆర్‌కు వివరించి, ఆయనతో సంప్రదింపులు జరిపారు. సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా స్పీకర్ వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ వైఖరికి నిరసనగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఎదుట గన్‌పార్క్‌కు చేరుకుని అమరవీరుల స్తూపం వద్ద ఆందోళన చేపట్టారు. సుమారు గంటపాటు జరిగిన ఈ నిరసనలో ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని డిమాండ్ చేశారు. మూసీ నది పునరుజ్జీవంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శ్వేతపత్రం విడుదల చేయాలని, నిర్వాసితుల పరిహారం, ప్రాజెక్టు అంచనాలు, గోదావరి జలాల తరలింపుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ దశలో ముఖ్యమంత్రి గంటకు పైగా మాట్లాడినా, ప్రతిపక్షం అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని బీఆర్ఎస్ ఆరోపించింది. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తిన సమయంలో హరీశ్‌రావుకు మైక్ కట్ చేయడాన్ని సభ్యులు తీవ్రంగా నిరసించారు. గన్‌పార్క్ వద్ద మాట్లాడిన హరీశ్‌రావు, మూసీ ప్రక్షాళనకు ముందు ముఖ్యమంత్రి తన మాటలను ప్రక్షాళన చేసుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ సాక్షిగా రాజ్యాంగ విలువలు దెబ్బతింటున్నాయని, సభను ఏకపక్షంగా నడుపుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా అడ్డుకుంటే శాసనసభ అవసరమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొత్తం సమావేశాలను బీఆర్ఎస్ బహిష్కరించడం ఇదే తొలిసారి. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగే భేటీలో పార్టీ తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. నదీ జలాల్లో తెలంగాణ వాటా, పాలమూరు–రంగారెడ్డి అంశాలపై వివరాలతో ప్రజల్లోకి వెళ్లే దిశగా కార్యాచరణ రూపొందించే అవకాశముందని సమాచారం.

## సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ను సన్మానించిన పాశం యాదగిరి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ లో తుర్కపల్లి మండలంలోని జేతురంతా తండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ గారిని తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి భూక్య సంతోష్ నాయక్ గారిని సన్మానించడం జరిగింది, ఈ సందరరేగా యాదగిరి మాట్లాడుతూ తమ్ముడు సామాజిక బాధ్యత కలిగి సబండ వర్గ ప్రజల కోసం, హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసినటువంటి తమ్ముడు ఈరోజు సర్పంచ్ గెలవడం చాలా సంతోషకరమైన విషయం, నాతోపాటు అనేక ఉద్యమాల్లో ప్రజా పోరాటాలలో పాల్గొన్న తమ్ముడు భవిష్యత్తులో ఉన్నత శిఖరం చేరుకోవాలని ఆశిస్తున్నానని పాశం యాదగిరి భుక్య సంతోష్ నాయక్ ని కొనియాడారు,

## సావిత్రి భాయ్ పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర మహిళా టీచర్ డే గా ప్రకటించడం హర్షణీయం

### సూర్తీ విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర మహిళా టీచర్ డే గా జరపాలని గెజిట్ విడుదల చేయడం హర్షణీయమని తెలిపారు సూర్తీ విద్యాసంస్థల చైర్మన్, రంగారెడ్డి జిల్లా డిగ్రీ కళాశాల కమిటీ చైర్మన్, సూర్తీ ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్. ఈ సందరరేగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళ టీచర్ డే గా జరపాలనే నిర?యం చాలా గొప్ప విషయమని అన్నారు ఈ సందరరేగా వారు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ - గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వెల్దండ వార్త మిర్రర్ ప్రతినిధి:- వెల్దండ మండలం పల్గుతండా గ్రామానికి చెందిన రామావత్ రాములు ఇటీవలే మరణించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మరియు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ప్రభుత్వ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించబడతాయని భరోసా ఇచ్చారు. పార్టీ జిల్లా నాయకులు నాగులు నాయక్,నారాయణపూర్ తండా మాజీ సర్పంచ్ అంజి నాయక్,సుభాష్,రాఘయిపల్లి ఉప సర్పంచ్ కొండల్ యాదవ్,వార్డు సభ్యులు కృష?,నాయకులు సుమన్, శ్రీను, సంతోష్,రాజేందర్, రమేష్ నాయక్, నరేందర్, రాజు (వార్డు నంబర్), శంకర్, సభావత్ గోపాల్ నాయక్,శ్రీను (వార్డు నంబర్), రమేష్ నాయక్, చంద్రశేఖర్,భీమా నాయక్, రాములు నాయక్, దామ్లా,శంకర్, రవి, నందియా, కిష్టా నాయక్ తదితర స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లో వ్యక్తి అదృశ్యం....



మాదాపూర్ వార్త మిర్రర్ : ఐటీ హబ్ మాదాపూర్‌లో ఓ ఉద్యోగి అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. ఉద్యోగ రీత్యా కరా?టక నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన యువకుడు గత కొన్ని రోజులుగా కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరా?టకకు చెందిన సచిన్ చింతామణిని నాయక్ (తండ్రి పేరు నిమోజిని నాయక్) మాదాపూర్ మైండ్ స్పేస్‌లోని 'బెల్ కన్ కాగనిజంట్ ' కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా విధులకు వెళ్లే సచిన్, గత ఆదివారం ఇంటి నుండి బయలుదేరాడు. అయితే సోమవారం నాటికి కూడా అతను తిరిగి రాకపోవడమే కాకుండా, విధులకు కూడా హాజరు కాలేదని సచిన్ ఆఫీస్‌కు రాలేదని కంపెనీ ప్రతినిధులు అతని తండ్రికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో కంగారుపడిన తండ్రి నిమోజిని నాయక్ వెంటనే కుమారుడికి ఫోన్ చేయగా, సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అని వచ్చింది. స్నేహితులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో ఆయన మాదాపూర్ పోలీసులను ఆశ్రయించారు.తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సిసిటివి ఫుటేజీలను పరిశీలిస్తూ అన్వేషణ ముమ్మరం చేశారు. సచిన్ ఆచూకీ తెలిసిన వారు లేదా కనిపిస్తే వెంటనే మాదాపూర్ పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.



## పుష్య మాసం చతుర్ధశి సందరరేగా ప్రత్యేక కుంకుమ పూజలు. అమ్మ వారికి ముడుపు సమర్పణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జనవరి 2జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 02.01.2026, పుష్య మాసం, శుక్ల పక్షం, శుక్రవారం చతుర్దశి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారుఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, రాణి, యశోద, స్వాతి, 'లక్ష్మి, దివ్య, ఉమారాణి, సుమిత్ర, లత, విజయ, ఉషారాణి, రమ్య, సన్నిహిత, అర్చకులు శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొట్టే విధంగా ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ విధానాలు

### - మాజీ ఎమ్మెల్యే జూలకంటి




మిర్యాలగూడ, జనవరి 2:-( వార్త మిర్రర్) పేదల కడుపు కొట్టే విధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, వాటిని ఉద్యమాలతో తిప్పి కొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సీఐటీయు కార్యాలయంలో ఆయా పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాది హామి పథకాన్ని నీరు గార్చేందుకు వీబీజీ రాంజీ పథకం తీసుకొచ్చారని ఆరోపించారు. మహాత్మగాంధీ పేరును తొలగించి ఉపాది హామి పథకానికి నిధులు తక్కువ చేసి పేదలకు ఉపాది లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పేదల కడుపు కొట్టే విధంగా కేంద్రం నిర?యాలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఉపాది హామి చట్టాన్ని కాపాడుకోవాలని, విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సవరణ చట్టాన్ని ఉపసంహరించు కోవాలన్నారు. విద్యుత్తు ప్రైవేట్పరం చేసి పేదలపై భారం మోపేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉత్పత్తి రంగంలో కీలకంగా ఉండే కార్మికుల సంక్షేమం, అభివృద్ధిని తూట్లు పొడిచేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఆరోపించారు. పాత చట్టాలను రద్దు చేసి నాలుగు కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. 8గంటల పని విధానానికి బదులు 12 గంటలు పనిచేయించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై అన్నిరాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మువ్వా రామారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డాక్టర్ జె.రాజు, ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య. డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, అంజయ్య, చాంద్పాషా, సీతారాములు, తిరుపతి రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, ఆయా పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీరామ్ జన్మదిన వేడుకలు ..

### పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు టీం సభ్యులు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

మియాపూర్ డివిజన్ కి చెందిన తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తన్నీరు శ్రీరామ్ పుట్టినరోజు సందరరేగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో టీం సభ్యులు కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి , శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు తన్నీరు శ్రీరామ్ పుట్టినరోజు సందరరేగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో శ్రీ రామ్ ను సత్కరించారు.

## మిర్యాలగూడ నియోజకవర్గం లో ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను త్వరిత గతంగా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ నారాయణ అమిత్



మిర్యాలగూడ జనవరి 2:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితాను సమర్ధవంతంగా సవరించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎమ్. నారాయణ అమిత్ కోరారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేటు కానారేన్స్ ఓపెన్ హాలులో జరిగిన మిర్యాలగూడ, పట్టణం, మండలం బూతు స్థాయి అధికారుల (బిఏళ్ఓల) సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా పేపర్ వర్క్ పూర్తయిన తర్వాత ఇంటింటికి తిరిగి జాబితాలో ఉన్న లేని వారిని గుర్తించి చేర్పులు మార్పులు చేయాలని ఆయన కోరారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ 40 శాతం ఉండగా మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో 31 శాతం ఉందని ఆయన అన్నారు. అన్ని మండలాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మ్యాపింగ్ రెండు మూడు రోజులలో వేగవంతం చేయాలని ఆయన కోరారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారి వీడియో



కానారేన్స్ ఉందని మధ్యాహ్నం లోగా పనిలో ప్రగతి చూపాలని ఆయన కోరారు. సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి, ఇంచార్జీ తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, గణాంక అధికారి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జగదీశ్వర్ గౌడ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నూతన సంవత్సర సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ను మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్ ముధిరాజ్, మన్నె విజయ్ ముధిరాజ్, జి.వి.రెడ్డి తధితరులు కలిసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఓయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా డాక్టర్. పరంధాములు

### ......నియామకం-ఉత్తరాలు-జారీ చేసిన ప్రిన్సిపల్ కాసిం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 2...ఓయూ సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) డాక్టర్ సిహెచ్. పరంధములు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్‌లో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ కాసిం నియామకపు పత్రాన్ని అందజేశారు.



## ఉద్యోగ విరమణ పొందిన అటెండర్ కు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన అటెండర్ తలారి పెద్ద భీమయ్య దంపతులను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామల, ఉపాధ్యాయులు వేముల మధు, కల్వకోట కార్తీక్, వేమూగంటి గిరిధర్, అంతడుపు గంగారాజం, రాపర్తి నర్సయ్య, కొండూరి రజినీకాంత్, సిద్దె గంగారాజం లు పాల్గొన్నారు.





## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ను సన్మానించిన సముద్రాల కుటుంబం

దేవరకొండ జనవరి 02 వార్త మిర్రర్:: సామాజిక శిఖర శిల్పి స్నేహశీలి సముద్రమంత కుటుంబాన్ని తన హృదయంలో పదిలపరచుకొని 75 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుని మరింత ముందుకు సాగుతూ సముద్రాల కీర్తి కి ప్రతిష్టలు తీసుకొచ్చిన సముద్రాల ధనంజయ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనపై రచించుకున్న సేవాసముద్రం 75వ పుస్తకాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా సముద్రాల కుటుంబ సభ్యులు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందరరేగా సముద్రాల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మొదటినుండి మా పట్ల మా కుటుంబం పట్ల ప్రేమ ఆప్యాయతలు చూపించారని నేడు జరిగేటువంటి 75వ పుట్టినరోజు కార్యక్రమానికి విచ్చేసి నందుకు మా కుటుంబ సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



## మన తెలంగాణ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2

ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడే విధంగా మన తెలంగాణ పత్రిక అందిస్తున్న సేవలు మరువలేనివి అని తహసిల్దార్ నాగార్జున అన్నారు. శుక్రవారం రాయికల్ తహశీల్దార్ కార్యాలయంలో మన తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందరరేగా తహశీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి%--% ప్రజలకు వారధిగా నిలుస్తూ మరింత సమగ్రంగా, విశిష్టమైన కథనాలను పాఠకులకు అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడే విధంగా పత్రిక అందిస్తున్న సేవలు మరింత విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దేవదాస్, పద్మయ్య, మన తెలంగాణ రిపోర్టర్ అందె రంజిత్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, జెఏసి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి, పాత్రికేయులు సింగిడి శంకర్, కడకుంట్ల జగదీష్, చింతకుంట సాయికుమార్, గంట్యాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష రాసే వారికి జగిత్యాల నుండి ఖమ్మం కు ప్రత్యేక బస్





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2

తేదీ 4:01:2026 ఆదివారం రోజున టెట్ ఎగ్జామ్ ఉన్న కారణంగా జగిత్యాల జిల్లాకు చెందిన వారికి ఖమ్మం నందు సెంటర్ కేటాయించినందున చాలా మంది కోరిక మేరకు 3.1.2026 శనివారం రాత్రి 11.30 గంటలకు జగిత్యాల నుండి ఖమ్మం కు ప్రత్యేక బస్సు నడపబడుతున్నది, ఇట్టి అవకాశంను ఉపయోగించుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఆన్లైన్ రిజర్వేషన్ కొరకై సర్వీస్ నెంబర్ 92555 బుక్ చేసుకోగలరని కల్పన, డిపో మేనేజర్ జగిత్యాల వారు ఒక ప్రకటన లో తెలిపారు.

## జగిత్యాల శివసాయి టిఫిన్ సెంటర్లో బల్లి వల్ల ఫుడ్ పాయిజన్

### పది మందికి అస్వస్థత - శివసాయి టిఫిన్ సెంటర్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2

జగిత్యాల జిల్లా కేంద్రంలో పెను ప్రమాదం తప్పింది. స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద ఉన్న 'శివ సాయి టిఫిన్ సెంటర్' లో హోటల్ యజమానుల నిర్లక్ష్యం బాధితుల ప్రాణాల మీదకు తెచ్చింది. శుక్రవారం ఉదయం టిఫిన్ చేయడానికి వచ్చిన వినియోగదారులకు వడ్డించిన చట్నీలో బల్లి కనిపించడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. టిఫిన్ తిన్న కొద్దిసేపటికే ఎనిమిది మంది వ్యక్తులు తీవ్రమైన వాంతులు, వికారంతో అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. చట్నీలో బల్లి పడిందన్న విషయం గమనించేలోపే బాధితులు టిఫిన్ చేయడంతో ఈ ఫుడ్ పాయిజన్ సంభవించింది. అస్వస్థతకు గురైన వారందరినీ స్థానికులు తక్షణమే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. బాధితుల పరిస్థితి ప్రస్తుతానికి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జగిత్యాల శివసాయి టిఫిన్ సెంటర్లో బల్లి వల్ల ఫుడ్ పాయిజన్ %--% పది మందికి అస్వస్థత %--% శివసాయి టిఫిన్ సెంటర్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు.





## జగిత్యాలలో 12,000 రూపాయల కోసం హత్య

### హత్యకు పాల్పడ్డ ఇద్దరు నిందితుల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన పట్టణ సిఐ కరుణాకర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 2

జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లికి చెందిన కొలగాని అంజయ్యను జగిత్యాల పట్టణానికి చెందిన బాసోజి శ్రీనివాస్ ఇతని కొడుకు వేణు, చారి లు కలిసి డిసెంబర్ 31 న దాడి చేసి హత్య చేసినట్టు పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. మ ృతుడు అంజయ్యకు నిందితుడు శ్రీనివాస్ చిట్టి డబ్బులు రూ 12000 ఇచ్చేది ఉండగా అట్టి డబ్బులు ఇవ్వమన్నందుకు నిందితులు ఇద్దరు పథకం ప్రకారం పిలిపించుకుని దాడికి పాల్పడ్డారు...



## తార్నాక లో గరికపాటి నరసింహారావు ప్రసంగం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 2 : నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకుని తార్నాక గోకుల్ నగర్ లోని నిర్వహించిన ఆధ్యాత్మికఎం సాంస్క ృతిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందరరేగా ప్రముఖ ప్రవచనకర్త, సాహితీవేత్త గరికపాటి నరసింహారావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. శ్రీ శివశక్తి కళ్యాణోత్సవ వేడుకలలో భాగంగా సాయి సుధీర్ కేటరింగ్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భారతీయ సంస్క ృతి, సంప్రదాయాలు, ధార్మిక విలువలను ప్రజల్లో విస్త ృతంగా ప్రచారం చేస్తున్న గరికపాటి వారి సేవలు అనన్యసామాన్యమని వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి కలిసి గరికపాటి నరసింహారావు ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సమాజంలో ధర్మం, ఆధ్యాత్మికత పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. సాంప్రదాయ భక్తిగీతాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలతో సాగిన ఈ వేడుక నూతన సంవత్సరానికి శుభారంభంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# జనవరి 5,6,7 న వరంగల్ లో జరిగే పిడిఎస్ యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం

మిర్యాలగూడ , జనవరి 2:-( వార్త మిర్రర్) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7న వరంగల్ లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడలోని సంక్షేమ హాస్టల్స్ లో పిడిఎస్ యు మహాసభలను విజయవంతం చేయాలనీ విస్త ృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇందూరు సాగర్ మాట్లాడుతూ పిడిఎస్ యూ విద్యార్థి సమస్యల పరిష్కారంకై అహర్నిశలు కొట్లాడుతుందన్నారు. రాష్ట్రంలో 1972లో ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డి నాయకత్వంలో పిడిఎస్ యూ ఆవిరావేం జరిగిందని, నాటి నుండి నేటి వరకు విద్యార్థి హక్కుల కోసం, సామాజిక, రాజకీయ పరిణామాలపై అలుపెరుగనిపోరాటం చేస్తుందన్నారు. అనేక నిరరేదాలు, అరెస్టులు, చిత్రహింసలను ఎదుర్కొని మొక్కవోణీ దైర్యంతో బలమైన సంస్థగా దేశవ్యాప్తంగా నిర్మాణం చెందిందన్నారు. జేసీఎస్ ప్రసాద్, శ్రీహరి, రంగవల్లి, సాంబయ్య, వరహాలు, కోలా శంకర్, మారోజు వీరన్న, రంగవల్లి, లాంటి అనేక మందిని రాజ్యం, కిరాయి గుండాలచే హత్య చేయబడినా పిడిఎస్ యూ నిర్మాణం ఆగలేదన్నారు. 50 ఏండ్ల పిడిఎస్ యు ఉద్యమ ప్రస్థానంలో అనేక విజయాలను సాధించిందన్నారు. గత ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాట కర్తవ్యలను రూపొందించుకోవడానికి మహాసభలు నిర్వహిస్తున్నామని, సభలకు ముఖ్యవక్తలుగా పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి,



ప్రో. కాత్యాయనీ విద్మహే. ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్, పిడిఎస్ యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రదీప్, పిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి. సంధ్యలు హాజరువుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ దారవత్ రవి, వాంకుడోత్ సైదా, దీరావత్ సురేష్ నాయక్, ప్రవీణ్, మదూకర్, లోకేష్ లు పాల్గొన్నారు.

## రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు ....హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

సికింద్రాబాద్, జనవరి 2 వార్త మిర్రర్ ....అత్యవసర పరిస్థితుల్లో రక్తం దానం చేసి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు యువత ముందుకు రావాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు సతీమణి సావిత్రిబాయి 62 వ జయంతి సందరరేగా నారపురాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తార్నాకలోని తార్నాక వెలేరే అసోసియేషన్ కమిటీ హాల్లో జరిగిన బ్లడ్ డొనేషన్ క్యాంపును బిజెపి చీఫ్ రామచంద్ర రావు తో కలిసి దత్తాత్రేయ ప్రారంభించారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో గాయపడ్డ వారికి రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్న సందరాలేను గుర్తు చేశారు. రక్తదానంలో ఉన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని సూచించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తమ సతీమణి దివంగత నారాపరాజు సావిత్రి 62వ జయంతి సందరరేగా ఆమె స్మ ృతికి అంకితంగా, తార్నాకలో నారాపరాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తో కలిసి రక్తదాన శిబిరాన్ని సందర్శించి, రక్తదాతలను అభినందించారు. సేవ, కరుణ, మానవత్వం అనే విలువలతో జీవితాన్ని గడిపిన సావిత్రి గారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ, ఈ కార్యక్రమం తనకు ఎంతో భావోద్వేగభరితమైన క్షణమని ఎన్. రాంచందర్ రావు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి రక్తదాతకు రూ.5 లక్షల విలువైన ఉచిత బీమా పాలసీని అందించడం విశేషం. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే ఈ మహత్తర కార్యక్రమం సమాజానికి సేవా భావనపై శక్తివంతమైన సందేశాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. సావిత్రి



స్మ ృతికి అంకితంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం, మానవత్వాన్ని చాటే కార్యక్రమంగా నిలిచిందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని ఎన్. రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# ఉప్పొంగిన సేవాసముద్రం ఏ75

దేవరకొండ జనవరి 02 వార్త మిర్రర్ : ఎన్నెన్ని ప్రస్థానాలు "ధనుంజయ" ఎన్నెన్ని పరిభ్రమణాలు "ధనుంజయ" అంతలోనే నురగల పరుగు అంతలోనే కదలని అడుగు "ధనుంజయ"తల్లిదండ్రులు మణెమ్మ మారయ్యల గరరే నుంచి ఎదిగిన మాను "ధనుంజయ"ఇంత మొలకలు అంతటి శాఖలు "ధనుంజయ"ఎలా పొదుపుకున్నాయో ఇంత పొత్తులో అంతటి జీవ రేఖలు "ధనుంజయ"ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి గిట్టుట వరకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల పేరును సార్ధకం చేయాలన్న తపస్సును బట్టి యావత్ ప్రపంచాన్ని చుట్టి రావడం కంటే తల్లిదండ్రులే దైవ సమానులను భావించి ఆ గణనాధుని మేధా తెలివిని పుట్టుకతోనే పురుడు పోసుకొని మహోన్నత వ్యక్తిగా వ ృద్ధి చెంది సముద్రమంత కుటుంబాన్ని స్నేహితులను సంపాదించుకున్న అపర భగీరధుడు పుట్టిన పేరును తాను అందించిన సేవలను సప్త సముద్రాల విదేశాలలో విస్తరింపజేసిన గొప్ప వ్యక్తి ఎవరెస్టు పర్వతాన్ని ఎక్కగానే ఎక్కకుండా అధిరోహించిన పర్వతారోహకుడు హిమాలయాల్లో శీతాకాల లో మంచు కన్నా సుతిమెత్తని మనసు గల మనసున్న మారాజు తన అంతర్ గరరేలోనే ఎన్నో లాభాలను దాచుకున్న అగ్ని పుత్రుడు మనిషికి స్నేహ పూర్విత కుటుంబాన్ని అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరికి మనిషికి మనిషికి సంబంధాలు తప్పక ఉండాలని అవే మనిషి పుట్టుక నుండి దిట్టుట వరకు తోడుగా ఉంటాయని నమ్మిన ఏకైక అభ్యుదయ వాది మన సముద్రాల మణెమ్మ-మారయ్య మాను



గురికాకుండా నిబద్ధత వ్యక్తిగా మిత్ర బ ృందానికి ఆదర్శంగా ఉంటూ ఎప్పటికప్పుడు తన ప్రత్యేకతను చాటుకున్న స్నేహితుడు సముద్రాల ధనుంజయ అని వారన్నారు. సముద్రాల ధనంజయ జీవితం తెరిచిన పుస్తకం రహస్యాలు దాపరికాలు ఉండవు. అన్న మాటకు నిలువెత్తు నిదర్శనం ధనంజయ. కనిపించే మనిషి లోపల ఆగుపించని మనసు ఉన్నంతకాలం దాపరికాలు ఉంటాయని శరీర మనో వైవిధ్యాలకు శరీరానికి ప్రాధాన్యం ఇచ్చే వారంటారు కానీ మనసుకు పట్టే కట్టే వారు మాత్రం ఒక్క సముద్రాల ధనుంజయ మాత్రమే.

మనసా వాచా కర్మణా అన్నది చెప్పినంత మాత్రాన సులభం కాదు ఆచరించడం ఆ మూడింటి కలయిక దాదాపు అసాధ్యమే కానీ ఉన్నతమైన సాధనతో సమాజమంతా తన కుటుంబం గా భావించి ఆ మూడింటిని సుసాధ్యం చేసిన మహోన్నత వ్యక్తి సముద్రాల ధనంజయ. వివేకానంద సూర్తీ తోసమాజానికి ఉపయోగపడే ఒక నూతన ఆవిష్కరణ చేయడం ఎంతో అవసరం ఒక ఆశయాన్ని తీసుకో దానినే జీవితంగా చేసుకో దాని గురించే ఆలోచించు దానినే కలగను నీ మెదడు నీ కండరాలు నరాలు అన్ని ఆ ఆశయంతోనే నిండిపోవాలని వివేకానంద మాటలను సూర్తిగా తీసుకొని తన సమయాన్ని సమాజం కోసమే నిర్మించాలన్న ద ృఢ సంకల్పంతో లయన్స్ క్లబ్ ద్వారా సేవలను మొదలుపెట్టి ఎంతో మంది నిరుపేదలకు అవసరమైన మేర వైద్యాన్ని అందిస్తూ ఉచిత కంటి ఆపరేషన్ చేయించిన గొప్ప మానవతావాది సముద్రాల ధనుంజయ...

### సముద్రాల లక్ష్మీ ధనుంజయ...

సేవాసముద్రంఏ75 పుస్తక ఆవిష్కరణ మహోత్సవం హైదరాబాదులోని కర్మన్ ఘాట్ లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ అతిరధుల మహారధుల సమక్షంలో సేవాసముద్రంఏ75 పుస్తక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు సముద్రాల రోజానందం విశిష్ట అతిథులు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్, వేద కుమార్ ఎడిటర్ డెక్కన్ ల్యాండ్, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్, శ్యాంప్రసాద్ రెడ్డి రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,మాభూమి నర్సింగ్ రావు ఫిలిం మేకర్ లు హాజరయ్యారు. సేవాసముద్రం పుస్తకావిష్కరణలో భాగంగా కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథులు సముద్రాల ధనుంజయ తల్లిదండ్రులు సముద్రాల మణెమ్మ మారయ్యల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సముద్రాల ధనుంజయ సేవాసముద్రం పుస్తకాన్ని అతిపెద్ద మహారధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం సేవాసముద్రం 75 కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథులు వారి మాటలలో మాట్లాడుతూ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దేవరకొండ పేరును ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రపంచం నలుమూలలా విస్తరింపజేసిన అపర భగీరధుడు సముద్రాల ధనంజయని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు. గత 30 సంవత్సరాల క్రితం దేవరకొండ గిరిజన ప్రాంతంగా వెనకబడ్డప్పటికీ ఆ ప్రాంతంలోని ప్రజలకు మరింత దగ్గరగా వైద్యం అందాలన్న ద ృఢ సంకల్పంతో వారికి లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత నేత్రదాన శిబిరం ఉచిత మెగా హెల్త్ క్యాంపులు కంటి ఆపరేషన్లు ఇలా చాలా సేవా కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు అందించిన మహోన్నత వ్యక్తి సముద్రాలని ఆయన అన్నారు. అంతేకాకుండా దేవరకొండలో పరిసర ప్రాంతాలలో పరిచయం లేని పేరు సముద్రాలని ఆయన అన్నారు. పుట్టినరోజుకి పెరిగిన ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలన్న ఆయన ద ృఢ సంకల్పం దేవరకొండ పరిసర ప్రాంతాల్లో ఆయన అందించే సేవలు చేసిన కార్యక్రమాలు అందరికీ సూర్తిదాయకంగా నిలవడంతో వారి ద్వారా మరింత మంది లయన్స్ క్లబ్ నుండి సేవలను దేవరకొండలో మరింత విస్తరింప చేశారని ఆయన అన్నారు. సముద్రాల ధనంజయ గొప్ప మానవతా వాది సంఘసేవకుడు నిరుపేదల కు కంటి చూపు అందించిన మంచి వ్యక్తిని ఆయన తెలిపారు. వారికి సేవాసముద్రం 75 పుస్తకాన్ని రచించి వారు చేసిన సేవలను మరింత మందికి ఉపయోగపడేలా పుస్తక రచనల ద్వారా తెలుపడం గర్వకారణం అని ఆయన అన్నారు. వారి జీవితం కుటుంబం కోసం కాకుండా సామాజిక సేవల కోసమే సమయానికి కేటాయించిన మానవతావాది అని ఆయన తెలిపారు. సముద్రాల ధనంజయ 74 వసంతాలు పూర్తిచేసుకుని 75వ రజతోత్సవ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉంది అంటూ ఆయన తెలియజేశారు.

### వేద కుమార్ ఎడిటర్ డెక్కన్ ల్యాండ్::::

మంచి మనసున్న మనిషికి జన్మనిచ్చిన మణెమ్మ -మారయ్య లకు క ృతజ్ఞతలు. చిన్నతనంలోనూ చేసిన అల్లరి పనులు చాలా ఉన్నాయని చిన్నతనం నుండి వ్యసనాలకు

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్::::::

సముద్రాల ధనంజయ గారు వారి కుటుంబంతో దేవరకొండ లో నాకు ప్రత్యేక సన్నిహిత ఉందని వారి కుటుంబం మొదటి నుండే సేవా ద ృక్పథం కలిగిన కుటుంబంగా వారి తల్లిదండ్రులు సముద్రాల మణెమ్మ మారయ్యారు ఆ రోజుల్లో అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటూ సేవ చేయాలన్న సంకల్పంతోనే వారిని ఆదర్శంగా తీసుకుంటూ సముద్రాల ధనంజయ దేవరకొండలో లయన్స్ క్లబ్ ను పరిచయం చేసిన వ్యక్తిగా ఆదివాసుల ముందు ఉంటాడని లైన్స్ క్లబ్ ద్వారా దేవరకొండ పరిసర ప్రాంతాలకు గత 30 సంవత్సరాలుగా వారు అందించిన సేవలు మరువలేని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. నిరుపేదలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు వారికి సంబంధించిన ఆరోగ్య రీత్యా మందులను ఉచిత హెల్త్ క్యాంపు ద్వారా అందించారని అంతే కాకుండా నిరుపేద కుటుంబాలకు కంటి చూపు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా వారే స్వయంగా లైన్స్ క్లబ్ ద్వారా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అందులో అవసరమైన వారికి ఉచితంగా బస్సును ఏర్పాటు చేసి హైదరాబాదులో కంటి ఆపరేషన్ చేయించి వారి సాధకబాద కారణం చూసిన వ్యక్తిగా సముద్రాల ధనంజయ ఉన్నారని ఆయన తెలిపారు వారిపై వారు రచించిన సేవ సముద్రం పుస్తకాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో నన్ను భాగస్వామిగా చేసినందుకు వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు అంతేకాకుండా వారి 75వ జన్మదిన సందరరేగా వారు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారన్నారు.

### శ్యాంప్రసాద్ రెడ్డి రిపేరు ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షులు::::::

సముద్రాల ధనంజయ పరిచయం ఒక మరిచిపోలేని మధురానుభూతి. నేను ఉద్యోగరీత్యా దేవరకొండ ప్రాంతానికి వెళ్ళినప్పుడు మొట్టమొదటి స్నేహితుడు ధనుంజయ సముద్రాల అని ధనుంజయ పరిచయమైన కొంతకాలానికి మా ఇద్దరి మధ్య గొప్ప అవినాభావ సంబంధం ఏర్పడింది. వారి పరిచయంతో దేవరకొండలో ఎక్కడ ఏమి దొరుకుతుందో ఎక్కడ ఏది స్పెషల్ గా ఉందో వారి స్నేహంలో ఎన్నో మర్చిపోలేని మధురానుభూతులు ఇప్పటికీ ఉన్నాయని వారు తెలిపారు. ధనుంజయ హ ృదయం సముద్రమంత పెద్దది వారితో స్నేహం పునర్జన్మ సుక ృతం జీవితంలో స్నేహం ఎలా చేయాలో వారి నుండి స్నేహితులతో ఎలా మెలగాలో నిత్య విద్యార్థిగా నేర్చుకున్నానని గారు తెలిపారు. వారి సేవాసముద్రం పుస్తకావిష్కరణ వారిపైనే వారు పుస్తకాన్ని రచించుకున్న మహోన్నత అభ్యుదయవాది వారి సేవలను పుస్తకం ద్వారా విస్తరింపజేయాలన్న అందరికీ ఆదర్శంగా వారిలోని సేవా భవాని అందరికీ పంచాలన్నీ ఆశయంతో పుస్తకాన్ని రచించి సేవాసముద్రం అనే శీర్షికతో పుస్తకాన్ని విడుదల చేయడం గొప్ప కార్యక్రమాన్ని ఆయన పేర్కొన్నారు అంతే కాకుండా 75వ జన్మదిన రజితోత్సవం జరుపుకుంటున్న సముద్రాల ధనంజయ నూరు వసంతాలు పూర్తిచేసుకుని రాబోయే నవ తరానికి నవవసంతం తీసుకురావాలని ఆశిస్తున్నాను అని వారు ఉద్యోగ భరితంగా సంప్రదించారు.